కొత్త అమ్మ

పాలకూర సీతాలత

ప్రజాపతి ఫస్ట్ యియర్ ఇంజనీరింగ్ పరీక్షల్లో సంతృప్తికరంగా రాసిన తర్వాత ఇంటికివెళ్ళే ఆలోచన లేకుండా హాస్టల్లోనే వుండిపోయాడు. అతని అందరు మిత్రులూ సామాన్లు సర్దుకుని ఉత్సాహంగా ఇళ్ళకు బయలుదేరారు.

"ఏరా! నువ్వు ఎప్పుడు బయల్దేరుతున్నావు?" అని అడిగిన రూమ్మేటుతో 'తను వెళ్ళదల్చుకోలేదన్న' నిజం చెప్పడం ఇష్టంలేక మాటలు తప్పించేశాడు ప్రజాపతి

విద్యార్థులంతా వెళ్ళిపోతున్న కారణంగా మెస్ మూసేస్తారని సర్క్యులర్ వచ్చింది ఊరికి దూరంగావున్న ఆ కాలేజి కాంపస్‌లో మెస్ మూసేస్తే భోజనంకి యిబ్బంది కలగకతప్పదు.

అతని తండ్రి బాలగంగాధరం మరో ఉత్తరం రాసేడు – పరీక్షలు కాగానే వెంటనే ఇంటికి వచ్చెయ్యమని.

ఇక లాభంలేదు. ఇంటికి వెళ్ళితీరాలి. అక్కడ వున్నన్నిరోజులూ ఇబ్బందిగా గడపాలి.

ఆ ఇబ్బందికి కారణం.... కొత్త అమ్మ!

భార్యపోయిన రెండు సంవత్సరాల తర్వాత బాలగంగాధరం మళ్ళీ పెళ్ళిచేసుకున్నాడు నాలుగు నెలల క్రితం.

ఆ విషయం తెలుపుతూ తండ్రి రాసిన ఉత్తరం అందుకోగానే అతనిలో అగ్ని రేగింది.

'ఛ.... ఆ అవసరం ఏమిటి?నలుగురిలో తలవంపులు తెచ్చేపనిచేశాడు నాన్న. అమ్మను అంత త్వరగా ఎలా మర్చిపోగలిగేడు? పైగా పిల్లల కోసమే ఆ పెళ్ళి అంటూ వంక కూడాను' అనుకున్నాడు.

అతనికి పన్నెండు సంవత్సరాల చెల్లెలు, ఎనిమిదేళ్ళ తమ్ముడు వున్నారు. పిల్లలు మరీ అంత చిన్నవాళ్ళు కాదు. మరి నాన్న వంక నిజంగా వంకే కదూ! ఆ కొత్త అమ్మను చూడాలనిలేదు. అందుకే ఇంటికివెళ్ళదల్చుకోలేదు.

అప్పుడే అతనిలో మరో కొత్త ఆలోచన.....

తను వెళ్ళాలి. ఆ కొత్త అమ్మ మనసు గాయపరచాలి. తమ్ముడినీ, చెల్లాయినీ కూడా తనవైపు తిప్పుకుని ఆమెను అన్ని రకాలుగా బాధించాలి ఆమె అలా బాధపడుతుంటే తను లోలోపల ఆనందించాలి.

ఆమె పేరు ఏమిటో కూడా గుర్తులేదు. ఆమె గురించి తండ్రి రాసిన ఉత్తరం చింపేశాడు. అందుకే ఆ ఉత్తరం తీసి ఆమె పేరు ఏమిటో తెలుసుకునే అవకాశం కూడాలేదు.

అయినా పేరుతో తనకు ఏం అవసరం?

ఆ రోజే రైల్లో బయలుదేరాడు ప్రజాపతి.

★ ★ ★ ★

అతను ఇల్లు చేరేసరికి మధ్యాహ్నం రెండు అయ్యింది.

మూసివున్న తలుపు తట్టాడు. ఒకనిముషం తర్వాత తలుపు తెరుచుకుంది.

ఎదురుగా ఆమె!

వయసు ముప్పై సంవత్సరాలు వుండొచ్చు. అంతే... నలభై అయిదేళ్ళ నాన్నను భర్తగా స్వీకరించిన ఆవిడ వయసు నలభైవరకూ వుండొచ్చు అనుకున్నాడు కానీ మరీ యిదేమిటి?

నాన్న మరీ అన్యాయంగా ..

"ఎవరు కావాలి మీకు?" మర్యాదగా అంది ఆమె

ఆమె మాటల్లోని మర్యాదకు చలించిపోయాడు. ఆమె ముఖంలో ఏదో ఇంద్రజాలం వుందనిపించింది

"నేను ప్రజాపతిని. ఇది మా ఇల్లే." అన్నాడు చొరవగా లోపలికు వస్తూ

ఆమె ముఖంలో కన్పించిన కొండంత ఆనందం అతను చూడకపోలేదు.

"రా బాబూ.... రా.... నిన్ను చూడ్డం ఇదే మొదలు కదా. అందుకే గుర్తించలేదు. ఏం అనుకోకు" అంది మన్నింపు కోరుతున్నట్లుగా.

ఆమె మాటల్లోని మృదుత్వం అతన్ని ఆకర్షించినా ఏం పట్టించుకోనట్లు లోపలకు నడిచి బట్టలు మార్చుకోసాగేడు.

ఆమె లోపలికి వెళ్ళి రెండు నిముషాల్లో పొగలుకక్కుతున్న కాఫీ తీసుకొచ్చింది.

"ఇది తీసుకో బాబూ.... స్నానం చేసి భోజనం చెయ్యడానికి మరో అరగంటపడుతుంది కదా" అంటూ అతనికి అందించింది.

బింకంగా "అక్కర్లేదు" అనబోయాడు కానీ ప్రయాణంలో అలిసిపోయిన అతని ప్రాణం కాఫీ తాగమని ప్రోత్సహించడంతో మారు మాట్లాడకుండా గ్లాసు అందుకున్నాడు

అతను స్నానం చేసి వచ్చేసరికి కంచంలో వేడి వేడి అన్నం సిద్ధంగా వుంది.

"నీకు కొబ్బరి పచ్చడి ఇష్టం అటకదూ.... అనుకోకుండా అదే చేశాను" అంటూ పచ్చడి కంచంలో వడ్డించింది కూర పక్కగా.

"ఎవరు చెప్పారు?" అడిగేడు చిన్నగా

"ఇంకెవరు .. మీ నాన్నగారు..." అంది ఆమె.

మాట్లాడకుండా భోజనం చెయ్యసాగేడు.

"మీ నాన్నగారు రోజూ నీ గురించే అనుకుంటున్నారు ఈ పాటికి పరీక్షలు అయిపోయి వుండాలి ఇంకా ఎందుకు రాలేదా అని ఆలోచిస్తున్నారు సాయంత్రం ఆయన నిన్ను చూడగానే చాలా సంతోషిస్తారు. పరీక్షలు బాగా రాశావా బాబూ?" అడిగింది ఆమె.

జవాబు చెప్పకూడదని అనుకున్నాడు కానీ అప్రయత్నంగా తల ఊపేడు బాగా రాశానని అర్థం వచ్చేలా.

"నువ్వు చాలా తెలివైన వాడివని సీత తరుచు చెప్తూ వుంటుంది. నువ్వు కాకపోతే ఇంకెవరు బాగా రాస్తారు పరీక్షలు ." అంది ఆమె

తల ఎత్తి ఆమె ముఖంలోకి చూశాడు. ఆమె కన్నుల్లో ఏదో ఆనందం.

అతనికి అర్థం చేసుకునే శక్తి లేదు. ఆ ఆనందం తన కొడుకుని కళ్ళారా చూసుకునే ఒక తల్లిలో కలిగే ఆనందమని అతను గ్రహించలేదు..

"మీ . మీ పేరు .. మర్చిపోయాను...." అన్నాడు చిన్నగా.

ఆమె నవ్వింది ఎందుకలా నవ్విందో



కొత్త అమ్మ

తెలియక తెల్లబోయాడు.

"నా పేరు మృదుల ఒక సంగతి చెప్పు అమ్మను 'మీరు' అంటూ మర్యాదగా పలకరించడం కంటే. 'నువ్వు' అంటూ మాట్లాడితేనే ఒక రకమైన ఆప్యాయత గోచరిస్తుంది నాకు ఏమంటావ్?" అంది మృదుల

మౌనం వహించాడు ప్రజాపతి

"ఇక ముందు మాత్రం నన్ను 'నువ్వు' అనే మాట్లాడు సరేనా?" అంది

"అదీ . అదీ " అంటూ ఏదో మాట్లాడబోతుంటే ముద్ద గొంతుక్కు అడ్డుకుని పుల మారింది అతని కళ్లలో నీళ్లు తిరిగాయి

"మంచినీళ్లు తాగు " అంటూ గ్లాసు అందించి చనువుగా అతని నెత్తిమీద చిన్నగా తట్టింది

ముక్కు ఎగపీల్చుకుంటూ ఆమె వైపు చూశాడు

"నీ గురించి ఆయన తల్చుకుంటున్నారు కాబోలు అందుకే పుల మారింది " అంది ఆమె చిన్నగా నవ్వుతూ

"కావచ్చు " అన్నాడు

"కావచ్చు కాదు ఖచ్చితంగా ఆయనే తల్చుకున్నారు ఉదయం ఆఫీసుకు వెళ్తూ అన్నారు కూడా ఈ రోజైనా నువ్వు రావాలని .." అంది మృదుల

భోజనం చేసి చెయ్యి కడుక్కున్నాడు

"లోపల గదిలో పక్క వేస్తాను కాస్సేపు నిద్రపోతే ప్రయాణపు బడలిక తగ్గుతుంది ." అంది మృదుల

అతనిక్కూడా పడుకోవాలనే వుంది అందుకే టీచర్ చెప్పిన మాటలు బుద్ధిగా విని తల ఊపే విద్యార్థిలా తల ఊపేడు

ఆ తర్వాత వెళ్లి పడుకున్నాడు. వెంటనే నిద్ర పట్టింది

అయిదు గంటలకు మెళకువ వచ్చింది అయినా అలాగే కళ్లు మూసుకుని పడుకున్నాడు

అప్పుడే స్కూలు నుంచి సీత, గోపీ వచ్చినట్లున్నారు

"మీ అన్నయ్య వచ్చాడు నిద్ర పోతున్నాడు " అంది మృదుల

సీత సంతోషంతో

"అలాగా మాట్లాడి వస్తాను " అంది

"లేపకండి ప్రయాణంలో అలిసిపోయి పడుకున్నాడు కాస్సేపట్లో లేస్తాడు అప్పుడు మాట్లాడవచ్చులే అంది మృదుల

ఈ మాటలన్నీ అతనికి వినపడుతున్నాయి.

తనమీద ఎంత శ్రద్ధ చూపిస్తోంది!

లోలోపల మురిసిపోయాడు

కానీ అంతలోనే అతని మెదడు చెరిసపురుగు రొద చేసింది

"అదంతా నాటకం కావచ్చు పి: తల్లిక ప్రేమ ఏమిటి ' అన్పించింది

చెల్లెల్ని, తమ్ముడినీ పలకరించా అన్పించి మంచం దిగి వెళ్లాడు వాళ్ల ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని కబు చెప్పాడు

పట్నంలో తను చెల్లెలు కోసం కొ పరికిణీ గుడ్డ, తమ్ముడి కోసం కొన్న క్రి బ్యాట్ తీసి ఇచ్చాడు

అవి చూసి ఎంతో సంబరపడ్డా వాళ్లు

"అమ్మా అన్నయ్య చా మంచివాడు ' అంది సీత

అక్క మాటలకు మద్దతు పలికా గోపి

"ఆ విషయం నాకూ తెలుసు అం మృదుల నవ్వుతూ

మనసులోనే మండిపడ్డాడు ప్రజాప ఆ విషయం తనకూ తెల్సు అని ఆ అనడం అతనికి నచ్చలేదు తను ఆమె చూసి కొన్ని గంటలే అయినా అప్పు అంతా తెల్సిపోయినట్లు ఆమె ఎ మాట్లాడుతోందో ఇదంతా ఆ తనను మంచి చేసుకుందుకు ఆడుతు నాటకం కాక మరేమిటి" ·

అప్పుడే ఆఫీసు నుంచి వచ్చి బాలగంగాధరం కొడుకును చూస్తూ ఆప్యాయంగా—

"వచ్చావా ప్రజా బాగుంది రో నీ గురించి అనుకుంటున్నాన రావడంలో ఆలస్యం చేసినట్లున్నావే అడిగేడు ఆయన

కొంచెం తడబడ్డాడు ప్రజాపతి

"లేదండీ థియరీ పరీక్షలు అయ్యా ప్రాక్టికల్స్ కొంచెం ఆలస్యం అయ్యాయి అందుకే రాలేదు అవి పూర్తికాగా వచ్చాను అన్నాడు ప్రజాపతి

'అలాగా ' అన్నట్లు తల ఊపేడ ఆయన

అప్పుడే గుర్తు వచ్చినట్లుగా -

"మృదులా వీడే . వీడే నీ పెద్ద కొడుకు " అన్నాడు ఆయన భార్యతో

ఆమె నవ్వింది

"బాగుందండీ ఆ విషయం నాకు రెండు గంటలకే తెలుసు. ." అంది.

"ఓ అవును కదూ.. " అంటూ ఆయన కూడా నవ్వేడు.

ప్రజాపతి మాత్రం కొంచెం ఇబ్బందిగా చూశాడు అతనికి అక్కడ వుండాలని అన్పించ లేదు అందుకె ముఖం కడుక్కుందుకని లోపలకు వెళ్ళి పోయాడు.

మరో అర గంటలో బట్టలు మార్చుకుని తయారు అయ్యాడు

"అలా బయటకు వెళ్ళి వస్తానండీ నా స్నేహితుల్ని కలియాలి " అన్నాడు తండ్రితో

అది విన్న మృదుల–

"అయిదు నిముషాలు ఆగుబాబు... కాఫీ కలుపుతున్నాను తాగి వెళ్ళువు గాని " అంది

ఆ తర్వాత కాఫీ తాగి బయటకు వెళ్ళి పోయాడు

అతను తిరిగి ఎనిమిది గంటలకు వచ్చాడు. అతను వస్తూనే గోపీని చూసి ఆశ్చర్యపోయాడు

పుస్తకం ముందు కూర్చుని మధ్య మధ్యలో కళ్ళు తుడుచుకుంటూ గట్టిగా పాఠం చదువుతున్నాడు.

"ఏమైంది రా అలావున్నావేం?" అడగేడు

"అమ్మ కొట్టింది. ఈ పాఠం అప్పచెప్పేదాకా అన్నం పెట్టనంది" అన్నాడు ఒకసారి గట్టిగా రాగంతీసి

ప్రజాపతిలో ఆవేశం పొంగింది. ఎంత ధైర్యం ఆమెకి తమ్ముడ్ని కొడుతుందా? ఏమంత పెద్ద తప్పుచేశాడని?

గబగబా వంటగది వైపు దారితీశాడు మృదుల వంట పనిలో వుంది.

ఆమెను ఎలా సంబోధించాలో తోచలేదు 'అమ్మా' అనాలా, 'పిన్నీ' అనాలా, లేక పేరుపెట్టి పిలవాలా?

ఏం తోచక గోడ మీద పిల్లిలా. ..

చుంకీ ఇంటిపై దాడి

చిలిపి చుంకీ పాండే యింటిమీద ఆదాయపు పన్ను శాఖాధికారులు దాడి చేశారట ఎవరింటిమీదన్నా ఆ శాఖ దాడి చేస్తే ఆలోచించాలి గాని సినిమా పరిశ్రమలోని వాళ్ల యింటిమీద ఆ అధికారులు దాడి చేస్తే గొప్ప విషయమేమీ కాదు ఇటువంటివాటికి వాళ్లు అలవాటుపడిపోయి వుంటారు

ఈ దాడిలో వెల్లడైన సమాచారం ఆధారంగా చుంకీ ఆ శాఖకు చాలా కట్టాల్సి వుందట బయట ఎలా చిలిపి వేషాలేస్తున్నాడు ఆ శాఖతో కూడా చిలిపి చేష్టలేమిటో?

"గోపిని ఎందుకు కొట్టావు?" అన్నాడు కోపంగా

అతని గొంతు కొత్తగా ధ్వనించడంతో ఆమె ఆశ్చర్యంగా అతని వైపు చూసింది ఆ తర్వాత మామూలుగా తన పని చేసుకుంటూ –

"వాడి మంచి కోసం. వాడి బాగుకోసం" అంది

"నాన్నగారు ఎక్కడ?" అడిగేడు. ఆయనకు ఫిర్యాదు చెయ్యాలని అతని ఉద్దేశ్యం

"బయటకు వెళ్ళారు. పదిగంటల దాకా రారు ఏదో మీటింగు వుందట" అంది.

అక్కడనుంచి విసురుగా వచ్చేశాడు గోపి దగ్గరకు వచ్చి –

"ఏం చేశావు నువ్వు?" అన్నాడు.

"ఏం చెయ్యలేదు. ఈ ప్రశ్నలకు జవాబులు మొన్ననే అడుగుతానంది అమ్మ ఈ రోజు అడుగుతుంటే చెప్పలేకపోయాను. అంతే . " అన్నాడు.

"సరే చదువుకో" అంటూ సోఫాలో కూర్చుండిపోయేడు చిన్నగా పళ్ళు నూరుకున్నాడు చిన్నపిల్లలకు ఆమాత్రం అశ్రద్ధ వుండదా? అంతమాత్రానికి వాడిని ఆమె కొట్టాలా? అందుకు అధికారం వుందని ఆమె అనుకుంటోందా?

ఛ.. అసలు ఒక రకంగా తప్పంతా ఆయనదే ఎల్లల కోసం పెళ్ళిచేసుకున్నానని అన్నారుగానీ. అదే నిజమైతే ఈరోజు గోపికి ఏడుస్తూ వుండాల్సిన అవసరం ఏమిటి?

"సీతా పద వంటయ్యింది. భోజనంచేద్దువుగాని" అంది మృదుల

"మరి గోపి?" చిన్నగా అంది సీత.

"వాడు చదువు పూర్తిచేస్తేగానీ అన్నం పెట్టను నువ్వురా" అంది అధికారగళంతో మృదుల.

అంతా వింటూనేవున్నాడు ప్రజాపతి.

'సర్లే నాన్నగారు రానీ – అప్పుడు చెప్తాను' అనుకున్నాడు

సీత భోజనం చేసింది గోపీమాత్రం అక్కడే కూర్చుని చదువుకుంటున్నాడు

సోఫాలో వాలిపడి ఏదో పుస్తకం చదువుకుంటూ ఒక కన్ను మృదులపై వుంచాడు ప్రజాపతి

"ఆయన ఎప్పుడు వస్తారో. నువ్వు భోజనం చెయ్యి" అంది మృదుల వచ్చి ప్రజాపతితో.

"తొందరలేదు ఆయన్ని రానియ్యి" అన్నాడు ప్రజాపతి

తండ్రి రాగానే ఆయనతో విషయం చెప్పి, ఆయినచేత చివాట్లు పెట్టించి ఆయన, తను, గోపి కలిసి భోజనం చెయ్యాలని అతని ప్లాన్

మరో అరగంటకు గోడకు జార్లపడి

పెద్దల చమత్కారాలు

ప్రయాగ

పునర్జన్మ

మేనేజర్ : చచ్చి బ్రతకటం పై నీకు నమ్మకం వుందా గుర్నాథం

గుమాస్తా : చచ్చేటంత నమ్మకం సార్

మేనేజర్ : అయితే సరే, మొన్న నువ్వు మీ మామగారు పోయారని సెలవు పెట్టి వెళ్ళాక నిన్ను చూద్దామని పాపం ఆయన మన ఆఫీసుకు వచ్చారు తెలుసా అన్నాడు మానేజర్. గుమాస్తా బల్లకింద దూరాడు!

పాపం! మొగుడు

భార్య : ఏమండీ! జుట్టు రాలి పోకుండా వుండేందుకు మీ కోసం మంచి మందొకటి పట్టుకొచ్చా.

భర్త : నాజుట్టేం రాలిపోవడం లేదే

భార్య : మీ జుట్టుని నేను చెప్పేనా మీ ఆఫీసులో మీ టైపిస్టు కివ్వండి రోజూ అంతంత జుట్టు రాలిపోతుంటే నా ప్రాణం పుసూరుమంటోంది.

మొగుడు అక్కడ కనిపిస్తే ఒట్టు.

సుఖవ్యాధులు ఎన్ని రకాలు?

'సమరంగారి సుఖ వ్యాధుల మీద ప్రసంగం బాగుంది. మాకు నచ్చింది' అని శ్రోతలు వ్రాసిన వెర్రి మొర్రి ఉత్తరాలన్నీ గుండెలు బాదుకుంటూ రేడియో వాళ్ళు చదువుకుంటుంటే ఒళ్ళు మండి ఒక పెద్ద మనిషి ఫోన్ చేసి చెప్పాడట. సమరంగారి సుఖవ్యాధులు, సంతానంగారి సుఖవ్యాధులు, ఇదో మంగారి సుఖవ్యాధులంటూ రకరకాలుండవు.

సుఖవ్యాధులు ఎవరికొచ్చినా ఒకటే. సుఖ వ్యాధుల మీద సమరంగారి ప్రసంగం బాగుంది- అని చెప్పడమే మీ ఉద్దేశ్యమైతే మాకు అర్థమైంది. ఇంక ఆ ఉత్తరాలు ఆపెయ్యండి.

అవతల క్రెడిల్ మీద ఫోన్ టక్కున పెట్టిన శబ్దం. ఇవతల మొహంలో నెత్తురు చుక్కలేని షైనం. ●

నిద్రపోయాడు గోపీ.

అది చూసిన మృదుల వాడిని ఎత్తుకుని తీసుకెళ్ళి మంచం మీద నిద్రపుచ్చింది

ఇదంతా ఓరకంట గమనించిన ప్రజాపతి –

"వాడు మరి భోజనం చెయ్యడా?" అన్నాడు

"ఇప్పుడు వాడిని లేపి ముఖం కడిగించి కంచం ముందు కూర్చోబెడితే నిద్రపోతుంది. సాయంత్రం సీత తినలేదు కానీ, వాడు టిఫిన్ తిన్నాడు నువ్వూ తాతయ్య భోజనం చేశాక కంచంలో అన్నం కలిపి మంచంమీదే వాడికి ముద్దలు చేసి తినిపిస్తాను" అంది ఆమె.

నమ్మలేనట్లు చూశాడు. ఆమె అలా చేస్తుందా?

మరో పదినిముషాల్లో తండ్రి వచ్చాడు ఆయనతో ప్రస్తుతం ఆమె గురించి మాట్లాడ కూడదనుకున్నాడు ప్రజాపతి

తండ్రితో కల్సి భోజనం చేశాడు.

"నువ్వు కూడా తినెయ్యి" అన్నాడు ఖాలగంగాధరం తన భార్యతో

"వద్దు మీరు తినండి. గోపీకి అన్నం కలిపి తినిపించేక తింటాను" అంటూ ఒక కంచంలో కూరతో కొంచెం అన్నం, పెరుగుతో కొంచెం అన్నం కలిపి మంచం దగ్గరకు తీసుకు వెళ్ళింది

ఆసక్తిగా తనూ అటేవెళ్ళాడు ప్రజాపతి

గోపీని లేపి కూర్చోబెట్టి అతని నోటికి ఒక్కొక్క ముద్దా అందిస్తూ కబుర్లు చెప్తోంది మృదుల

"నేను నిన్ను కొట్టానని నీకు కోపంగావుందా చ్చు చదువుకోలేదని కొట్టాను. నువ్వు చదువుకుంటే నీకే మంచిది కదా మంచి మార్కులు రాకపోతే అన్నయ్యలా ఇంజనీరింగ్‌లో ఎలా చేరగలవ్? తిను. ఇంకో ముద్దతిను కొంచెం మంచి నీళ్ళు తాగు అన్నం తిననంటూ తల అడ్డంగా తిప్పుతున్నావుకానీ నువ్వు తినకుండా నేను మాత్రం ఎలా తినగలను? కనీసం నాకోసమైనా తినాలి తిను. ఈ పెరుగు అన్నం తింటే కడుపులో చల్లగా వుంటుంది. అప్పుడే కమ్మగా నిద్రవస్తుంది నామీద నీకు బాగా కోపంవచ్చింది కదూ? పొన్నే నేను మాత్రం బాధపడను మొక్కలు బాగాపెరగాలనే కొమ్మలు కత్తిరిస్తాం కానీ, దానిమీద కోపంతో కాదు. అలాగే పిల్లల్ని మందలించడం వాళ్ళ మంచికే."

ఈ మాటలన్నీ ప్రజాపతి విన్నాడు.

ఆమె ఆ రకంగా గోపితో కబుర్లు చెప్పడం వల్ల ప్రజాపతి మనసులో అలముకున్న అపార్థపు మేఘాలు నెమ్మది నెమ్మదిగా తొలిగిపోయాయి.

నిజమే. ఆమె చెప్పింది నూటికి నూరుపాళ్ళు నిజం. తను చిన్నగా వున్నప్పుడు తన తల్లి మాత్రం తనను కోప్పడలేదూ?

అలా పిల్లల్ని మందలించే హక్కు ప్రతి తల్లికీ వుంటుంది.

ఇంత చిన్న వయసులో ఆమె రెండో పెళ్ళివాడిని కట్టుకున్నా అందుకు ఎంతమాత్రం బాధపడకుండా ఆ ఇల్లు స్వర్గంగా చెయ్యాలనీ, ఆ పిల్లల్ని తన స్వంతపిల్లలుగా చూసుకోవాలనీ ఆరాటుపడుతున్న ఆమెకు గోపిని మందలించే హక్కు లేదని తను అనుకోవడం చాలా తప్పు

ఇక అక్కడ వుండ లేనట్టుగా లేచి హాల్లోకి వచ్చేశాడు

వంట గదిలోకి వెళ్ళిన మృదుల అయిదు నిముషాల్లో బయటకు వచ్చి తలుపు ముయ్యడం చూసిన ప్రజాపతి

"అప్పుడే భోజనం అయిపోయిందా?" అని ప్రశ్నించాడు కొత్త తల్లిని

ఆమె గొంతు తగ్గించి-

"గట్టిగా అనకు నేను భోజనం చెయ్యలేదంటే ఆయన రాద్ధాంతం చేస్తారు. అన్నం మిగల్లేదు. అందుకే కొంచెం మజ్జిగ తాగి వచ్చేశాను. రేపు ఉదయం ఎలాగూ టిఫిన్ చేస్తాను కదా.. అది తింటాను .." అక్కడ నుంచి

వెళ్ళిపోయింది.

ఒక్కసారి శరీరం రోమాంచితం అయ్యింది ప్రజాపతికి. తామందరికీ కొసరి కొసరి వడ్డించి తన కోసం మిగుల్చుకోలేదు. ఎంత త్యాగం!

ఆమె భోజనం చెయ్యకుండా వుండి పోయిందని బాధపడ్డాడు ప్రజాపతి.

ఆమె మళ్ళీ వండుకుని తింటే బాగుండేది....

అందరికీ పక్కలు వేసింది. ప్రజాపతి హాల్లోనే మడత మంచం మీద పడుకున్నాడు. నిద్రరాక ఏదో పుస్తకం తీసి చదువుకోసాగేడు... మిగతా అందరూ నిద్రపోతున్నా- టేబుల్ మీద ఒక ఇన్‌లాండ్ లెటర్ కన్పించింది. దాన్ని తీసుకుని చూశాడు.

అది మృదుల తన తండ్రికి రాసిన ఉత్తరం. ఆ మర్నాడు పోస్టులో వెయ్యడానికి సిద్ధం చేసింది ఆమె.

ఆ ఉత్తరం చదవాలని అన్పించింది. చదవకూడదని తెలిసినా ఏదో బలహీనత అతన్ని ఆవహించడంతో దాన్ని చదవసాగేడు.

"నాన్నగారికి- నమస్కారములు. ఇక్కడ నేను కులాసాగా వున్నాను. నా గురించి మీరు ఎలాంటి బెంగ పెట్టుకోవద్దు. ఆయన చాలా మంచివారు. పిల్లలు కూడా నాకు బాగా మాలిమి అయ్యారు. 'అమ్మా' అని పిలుస్తూ చనువుగా వుంటున్నారు. రెండో పెళ్ళివాడికి కట్టబెట్టినందుకు మీరు బాధపడుతూ మీ అసమర్థతను మన్నించమని రాశారు. అలా బాధ పడవద్దు. నేను చాలా సంతోషంగా వున్నాను. మన ఆర్థిక పరిస్థితులు నాకు తెలియనివి కావు. అర్హత లేకుండా స్వర్గం చేరుకోవాలని అనుకోవడం దురాశ అని నాకు తెల్సు. అందుకే ఉన్న చోటులో స్వర్గం వెతుక్కుంటున్నాను.

ఆయన పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకున్నారని ఈ మధ్యే తెలిసి చాలా సంతోషించాను. ఇక నా కడుపు పండదు కనుక వీళ్ళనే నా బిడ్డలుగా మనస్ఫూర్తిగా భావించే అవకాశం వుంది. నాకంటూ పిల్లలు పుడితే వీళ్ళను తేలికగా చూస్తానేమోనన్న భయం తొలగిపోయింది.

అమ్మ వంట్లో కులాసాగా వుందని తలుస్తాను. తమ్ముళ్ళను, చెల్లాయిలను అడిగినట్టు చెప్పండి.

తరచూ ఉత్తరాలు రాయండి.

మీ కూతురు

మృదుల....

ప్రజాపతి మనసులో ముల్లు గుచ్చుకున్నట్టు అయ్యింది. అతని శరీరాన్ని ఎవరో యంత్రాల మధ్య పడేసి నుగ్గు నుగ్గు చేస్తున్నట్టు విలవిలలాడిపోయేడు. అతని కనుకొలనుల్లో నీరు ఉబికింది. తనువు చిన్నగా కంపించింది.

హుఁ ఏ స్త్రీ అయినా మాతృత్వం కోరుకుంటుందట. అలాంటిది ఈమె తమందరికోసం దాన్ని త్యాగం చేసుకుంది. ఈ "కొత్త అమ్మ" మనిషికాదు. దేవత... ఆమెను అపార్థం చేసుకున్నందుకు తను ఎంతటి శిక్షకయినా అర్హుడే. సవితి తల్లి అనగానే ఆమె పిల్లల్ని రాచి రంపాన పెడుతుందన్న ఊహ తప్పు అని ఈమె నిరూపించింది. తల్లిగా ఆమె కోరుకుంటున్న మమతానుబంధాల్ని తను ఆమెకు అందించాలి కానీ ఆమెపై ద్వేషం పెంచుకుని ఆమె గుండెల్లో చిచ్చు రగల్చకూడదు.... అనుకున్నాడు.

వణుకుతున్న చేతుల్తో ఆ ఉత్తరం మడిచి టేబుల్ మీద పెట్టాడు.

నెమ్మదిగా లేచి లైటు ఆర్పి పడుకున్నాడు.

కళ్ళు మూసినా అతనికి మృదుల రూపం ప్రత్యక్షమవుతోంది.

'అమ్మ...' 'అమ్మ....' అని అస్పష్టంగా అతని పెదవులు పలికాయి.

ఇంతలో ఏదో అలికిడి కావడంతో అటు చూశాడు.

ఆమె... అటు నడిచి వెళ్తోంది.... బాత్‌రూంకి కాబోలు.

వెంటనే లేచి లైటు వేశాడు. మంచం మీద కూర్చున్నాడు. ఆమె ఇటు తిరిగి వస్తూ ఆశ్చర్యంగా చూసి-

"ఏం బాబు నిద్రపట్టలేదా??" అంది.

'హుం... అశాంతి మనసులో గూడుకట్టుకుంటే నిద్ర ఎలా వస్తుందమ్మా...' అనుకున్నాడు.

గబగబా లేచి ఆమెను సమీపించి రెండు చేతులూ పట్టుకుని-

"అమ్మా!" నన్ను క్షమించు" అన్నాడు వణుకుతున్న గొంతుతో.

ఆమెకు ఏం అర్థం కాలేదు. అర్థరాత్రి పూట ఇలా అర్థం కాని ధోరణిలో అతను...

"ఎందుకు" నువ్వేం తప్పు చేశావని?" అడిగింది మృదుల.

జవాబు చెప్పలేక తలవంచుకున్నాడు ప్రజాపతి.

ఆప్యాయంగా అతని తలనిమిరి, చిన్నగా నవ్వి అక్కడ నుంచి కదిలింది మృదుల. అప్పటికి మనసు శాంతించింది ప్రజాపతికి......

ఆకల్ని మోస్తున్న వాడ్ని

అడుక్కోటానికి అన్ని
అర్హతలూ వున్నవాడ్ని
ఆర్థిక శాస్త్రంలో
అసమాన ప్రతిభ కలిగి
యూనివర్శిటీ డిగ్రీ పొందినవాడ్ని!
ఉద్యోగాన్వేషణలో
ఊళ్ళు తిరుగుతూ
ప్రమాదవశాత్తు పడి
కాలు విరిగిన కుంటివాడ్ని!
ఉద్యోగ ప్రకటనలు చూసి చూసి
దరఖాస్తులు రాసి రాసి
వాటికై ఎదురు చూసి చూసి
కళ్ళు కాయలు కాసి కాసి
కనుచూపు మందగించినవాడ్ని!
అడుక్కోటానికి అన్ని
అర్హతలూ వున్నవాడ్ని
ఆకల్ని
ఆకాశాన్ని
నెత్తిపై నిత్యం మోస్తున్నవాడ్ని!

అడిగోపుల వెంకటరత్నమ్